ఏ వన్ గ్లోబల్ కాలేజీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ ఆలీబేగ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్, వైసీపీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, డాక్టర్ షంషీర్‌ఆలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్‌పి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కళాశాలలో పనిచేసే సిబ్బందికి డాక్టర్ షంషీర్‌ఆలీబేగ్ బట్టలు పంపిణీ చేశారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలులోని వైసీపీ నేత కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమూల్య, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి స్థానిక వైసీపీ కార్యకర్తలు కేక్‌కట్‌చేసి మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీపీ కామూరి అమూల్య జగనన్న సీఎంగా ఉరన్న హయాంలోనే పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయని, మళ్లీ ఆయనే సీఎం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

2కె రన్‌లో ఇమ్మడి కాశీనాథ్

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం పట్టణం నందు మార్కాపురం ప్రత్యేక జిల్లాగా పురస్కరించుకొని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్ ర్యాలీలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కోసం అన్ని సామాజిక వర్గాలు, పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలు ఉద్యోగస్తులు ఏకమై వారి సహకారంతో వెనుకబడిన పశ్చిమ ప్రాంతం మార్కాపురంను జిల్లాగా సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, మార్కాపురం ఆర్డీవో సీఐ సుబ్బారావు పాల్గొన్నారు.

95శాతం పల్స్‌పోలియో విజయవంతం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ముండ్లమూరు, మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో 95 శాతం పూర్తయింది. అందులో భాగంగా ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య పరిదిలో గల 21 బూతులు, ఒక మొబైల్ వాహనం మరొక ట్రాన్సిసిస్ట్ టీంను ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా మారెళ్ల ఆరోగ్య కేంద్రం పరిధిలో 25 బూతులు, ఒక మొబైల్ వాహనం, మరొక ట్రాన్సిస్ట్ టీంను ఏర్పాటు చేశామని అన్నారు. 95 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేశామని అన్నారు. వైద్యాధికారులు ఎం.జాస్మిన్, బి.మధుశంకర్, జె.వెంకటేశ్వరరెడ్డి, ప్రవీణ్ కుమార్‌లు అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ సిబ్బందిని సమన్వయం చేసుకొని పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు.

క్రీస్తు అందించిన ప్రేమ, శాంతి, దయ అందరూ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజలందరికీ కలగబోవు మహాసంతోషకరమైన సువార్తమానం అలవర్చుకోవాలని పాస్టర్ శ్రీరాంజయకుమార్ అన్నారు. మండలంలోని గంగనపాలెంలో సర్వకృపాసువార్త చర్చినందు ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు పావులూరి ఇర్మియా అధ్యక్షతన జరిగాయి. ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు అందించిన శాంతి, ప్రేమ, దయ, ఐకమత్యం అందరూ కలిగివుండాలని అన్నారు. క్రిస్టియన్ సోదరులు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ ఇదేనని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శ ప్రాయమని వివరించారు. వాటిని ప్రతి ఒక్కరూ సమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం సోదర భావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ అసలైన సందేశం అన్నారు. క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముందుగా ప్రార్ధన అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్‌చేశారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

23న జాతీయ రైతు దినోత్సవం

విశాలాంధ్ర -ఒంగోలు : ఈ నెల 23న జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ఆచార్య రంగా కిసాన్ సంత ఆధ్వర్యంలో భారతరత్న మాజీ, చౌదరి చరణ్ సింగ్ 123వ జయంతి సందర్భంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సుస్థిర వ్యవసాయంపై అవగాహన సదస్సు ఒంగోలులోని ఆచార్య రంగా భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆచార్య రంగా కిసాన్ సంస్థ పాలకవర్గ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఉపన్యాస ములుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బోటనీ మరియు మైక్రోబయాలజీ ప్రొఫెసర్ ఏ అమృతవల్లి , ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు, డీఆర్‌డిఎపి డిటి నారాయణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి జోసఫ్ కుమార్, ఎం వి ఎస్‌సి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎం వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై గోపీచంద్, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి సిహెచ్ శ్రీనివాసులు, రైతు సాధికార సంస్థ ప్రాజెక్టు మేనేజర్ వి సుభాషిని, విశ్రాంత వ్యవసాయ అధికారి బొప్పన సీతారామ ప్రసాద్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రజల విలువగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మార్కాపురం డివిజన్ పరిధిలో సోషల్ ఆడిట్

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం మండల విద్యాశాఖ అధికారిణి కె.శార్వాణి అధ్యక్షతన సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి కె.సోమీ రూత్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలల సోషల్ ఆడిట్ సంబంధించి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలఖఎ నిర్వహించడం జరిగింది. కె.శార్వాణి సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి కె.సోమీరూత్ మాట్లాడుతూ మార్కాపూర్ డివిజన్లోని ప్రతి పాఠశాలలో సోషల్ ఆడిట్‌కి సంబంధించి సామాజిక మౌలిక సదుపాయాలు, విద్యార్థుల యొక్క అభ్యసన మూల్యాంకనములు, కో కరికులర్ యాక్టివిటీస్, విద్యార్థుల యొక్క ఎంటైటిల్మెంట్స్ మరియు సేఫ్టీ, ఉపాధ్యాయుల పనితీరు-ఈక్విటీ ఇండికేటర్స్ అనే పలు విషయములకు సంబంధించి పాఠశాలను సామాజిక తనిఖీ చేసి వాటి యొక్క వివరములను లీప్ ఆప్ నందు సబ్మిట్ చేయడం గురించి, పాఠశాలలోని ఎస్ఎంసి చైర్మన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మరియు సిఆర్ఎంటిల సహకారంతో ఈ యొక్క స్కూల్ పర్ఫామెన్స్ ఎవల్యూషన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, మార్కాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల విద్యాశాఖాధికారులు సంబంధిత సిఆర్ఎంటిలు పాల్గొనడం జరిగింది.

పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-టంగుటూరు :

ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని తూర్పునాయుడుపాలెం పంచాయితీ కార్యాలయంలోచిన్నారులకు పోలియో చుక్కలు వేసి మంత్రి జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారు భవిష్యత్తులో పోలియో వ్యాధి బారిన పడకుండా కాపాడుదాం, వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. జిల్లాలో 100 శాతం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి ఆదేశించారు.

98 శాతం పల్స్ పోలియో పూర్తి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని 18 పంచాయతీలలో 47 పోలింగ్ కేంద్రాల ద్వారా ఐదు ఏళ్ళ లోపు చిన్నారులకు పోలియో చుక్కలను ఆదివారం అందించి 98 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారులు ప్రశాంత్‌కుమార్, చంద్రమౌళి తెలిపారు. మొత్తం 6516 మంది చిన్నారులకు గాను 6191 మందికి పోలియో చుక్కలను వేయటం జరిగిందని,

సోమ, మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి నూరు శాతం పూర్తి చేయ నున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫ్లెమింగ్, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

కురిచేడులో 4584 మంది పిల్లలకు పోలియో చుక్కలు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో డాక్టర్ రవితేజ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పోలియోచుక్కల కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ప్రణాళిక ప్రకారం 30 బూతులు, రెండు ట్రాన్సిస్ట్ పాయింట్స్ మరియు మొబైల్ ద్వారా 4584 మంది పిల్లలకి పోలియో చుక్కలు వేయడం జరిగింది. మొబైల్ టీం కార్యక్రమం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యోగేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది.

మొత్తానికి 95 శాతం ప్రగతిని సాధించడం జరిగింది. సోమవారం, మంగళవారాల్లో మిగిలిన పిల్లలకు ఇంటింటికి తిరిగి మిగిలిన ఐదు శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. నూటికి నూరుశాతం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ రవితేజకుమార్ తెలిపారు.

జగన్ పథకాలకు చంద్రబాబు కోత

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పాత బస్టాండ్ గడియార స్తంభం వద్ద, తూర్పు బజారులోని వైయస్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న జగన్మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గత రెండు సంవత్సరాల ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందని, దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే జగన్‌కన్న ఎక్కువగా సంక్షేమ పథకాలను అందజేస్తానని అలాగే సంపద సృష్టిస్తానని పదేపదే వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోవైపు సంక్షేమ పథకాలకు కోత విధించడంతో పాటు సంపద సృష్టించకపోగా రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలను అప్పులు తీసుకొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ సెక్రటరీ డాక్టర్ మీర్జా షంషీర్‌ఆలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, మునిసిపల్ కౌన్సిలర్ డాక్టర్ సీహెచ్ కనకదుర్గ, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె సలీం, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, వైసీపీ నాయకులు, గుంటక చెన్నారెడ్డి వనజాక్షి, బొగ్గరపు శేషయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే టీడీపీ లక్ష్యం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం :

దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాభివృద్ధే ఎన్డీఏ కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఎమ్మెల్యే రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కూడా లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నప్పటికీ ఎంతో దూరదృష్టితో పరిపాలనలో సంస్కరణలు తీసుకొనివస్తూ రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెడుతూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. మార్కాపురం ప్రాంతం నుంచి వెళ్లవలసిన గ్రీన్ ఫీల్డ్ రహదారిని గత ప్రభుత్వం దారిమళ్లించిందని, దీని వలన ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని అన్నారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న మార్కాపురాన్ని జిల్లా చేయాలని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. చెప్పిన మాట ప్రకారం చంద్రబాబు అధికారంలోకి రాగానే పశ్చిమ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా మార్కాపురం జిల్లాకు ఆమోదం తెలపడం జరిగిందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్వాతి షాపింగ్ మాల్‌లో అనసూయ హల్ చల్

- పండుగల వేళ సరికొత్త ఆఫర్లు ప్రకటన
- వైవిధ్యమైన క్యారెక్టర్లు అంటే ఇష్టమని వెల్లడి

విశాలాంధ్ర -ఒంగోలు :

స్వాతి షాపింగ్ మాల్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఒంగోలులో సినీనటి, టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ ఆదివారం హల్చల్ చేశారు. కార్య క్రమానికి హాజరైన అనసూయ జ్యోతి ప్రజ్వలన చేసి మూడవ వార్షికోత్సవ ఆఫర్ల కొడుకులను ప్రారంభించారు. కేవలం రూ. 125కే 5 హ్యాండ్లూమ్ ప్రింటెడ్ శారీలు, రూ. 999కే ఐదు ఫ్యాన్సీ బనారస్ శారీలు,రూ. 99కే ప్రింటెడ్ షిఫాన్ విత్ బ్లౌజ్ శారీ, రూ. 3999కే 2 వింటేజ్ పట్టు శారీలు,రూ. 2,499 కే రెండు దేవర పట్టు, రూ. 699 కే బెనారస్ లెహంగా, రూ. 499 కె ఆరు గర్ల్స్ టీషర్ట్స్,రూ. 249 కె 3 గర్ల్స్ బబుల్ టాప్స్,రూ. 999 కే 3 బాయ్స్ జీన్స్, రూ. 1499 కే రెండు బాయ్స్ బాబా సూట్, రూ 349 రెండు బాయ్స్ షర్ట్స్,రూ. 36 కె దిండు,రూ. 499కే బెడ్ షీట్స్, రూ. 499కే ఐదు ప్రింటెడ్ లుంగీలు, రూ. 249కే ఐదు టవర్స్ ఆఫర్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

వైవిధ్యమైన క్యారెక్టర్లే ఇష్టం

తనకు వైవిధ్యమైన క్యారెక్టర్లే ఇస్తామని అనసూయ భరద్వాజ్ పేర్కొన్నారు. పుష్ప సినిమాలో, రంగస్థలం సినిమాలు, విమానం సినిమాలో వైవిధ్యమైన క్యారెక్టర్లు వేయటం ద్వారా మంచి గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. పుష్ప త్రిలో నటిస్తున్నానని, అయితే ఆ సినిమా ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే పలు ప్రాజెక్టుల్లో పని చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి షాపింగ్ మాల్ అధినేతలు పూర రమణ బాబు, పూర సాత్విక్,పూర సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

రైలులో ఏడు కిలోల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-ఒంగోలు : గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ఒంగోలు రైల్వే స్టేషన్, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఇతర సిబ్బంది కలిసి మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీ సహాయంతో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సిల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను సమగ్రంగా పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శివరామయ్య,సుదర్శన్, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉగ్ర'కు శుభాకాంక్షలు తెలిపిన మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటరీ అధ్యక్షులుగా నియమించబడిన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో జననేత సంక్షేమ ప్రదాత మాజీ సీఎం వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గొట్లగట్టు, పాతపాడు, బచ్చలకూరపాడు, ఇరసలగుండం, తువ్వపాడు, వద్దిమడుగు, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో చిన్నారికట్ల జంక్షన్‌లో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. మాజీ సీఎం దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైసీపీ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ, ఐక్యత, సమాధానంతో మెలగాలి

విశాలాంధ్ర-టంగుటూరు : ఇతరుల పట్ల ప్రేమ, ఐక్యత సమాధానం కలిగివుండాలని దైవజనులు వాక్యోపదేశం చేశారు. ఆదివారం మండలంలోని అరుంధతి నగర్‌లో నూతన ఎరుషలేం చర్చిలో ప్రత్యేక సువార్త కూడికను ఏర్పాటు చేశారు. దైవజనులు మాట్లాడుతూ యేసుక్రీస్తు చెప్పిన ప్రేమను ఇతరుల పట్ల చూపాలని, యవ్వనకాలంలో జీవితాన్ని మార్చుకోవాలన్నారు.

బెంగుళూరులో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బెంగుళూరులోని బెలందూర్లో మండల ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు కలిసి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్‌చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, పాలుగుళ్ల వెంకటరెడ్డి, పాలగుళ్ల రాజేందర్‌రెడ్డి వై గంటా రామచంద్రారెడ్డి సున్నపురెడ్డి శివారెడ్డి, ముత్యాల రవిచంద్రారెడ్డి, ఎ శ్రీను, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గుంటి గంగా భవానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు ప్రకాశ రావు, కామేశ్వర శర్మ, బాల రాజు, విజయ లక్ష్మిల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులను ఆశీర్వాదం అందించారు. ఈఓ నర్రా నారాయణ రెడ్డి, ఆర్ ఏ ప్రసాద్ భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించారు. గుంటి గంగా భవాని ఆలయ అన్నదాన సత్రం లో అన్నదానం నిర్వహించారు.

నిజాయతీ రాజకీయ నేత జగన్

జన్మదిన వేడుకల్లో వైసీపీ నేతలు

విశాలాంధ్ర -ఒంగోలు : వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరు రవిబాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా వైసీపీ స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు పల్నాటి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఒంగోలు నియోజక వర్గం వాలంటరీ రింగ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాతారు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బొమ్మరిల్లులో అనాధ పిల్లలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు అభ్యర్థులను మాతా శిశు వైద్యశాలలో గర్భిణీలకు ఫ్రూట్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ రషీదా నాగూర్ ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని వయసు విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 44వ డివిజన్ అధ్యక్షులు ఎదురు మాల్యాద్రి ఆధ్వర్యంలో ఉమా మనోవికాస కేంద్రంలో కేక్ కటింగ్ నిర్వహించి మానసిక వికలాంగుల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

విశాలాంధ్ర -తాళ్లూరు: దమ్ము, ధైర్యం, నిజాయితీతో రాజకీయం చేస్తున్న ఏకైక వ్యక్తి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని వైసీపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. తాళ్లూరు మండల కేంద్రంలో ఆదివారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే

డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేసారు కాబట్టే నేడు ఆయన పుట్టిన రోజును ప్రతి ఒక్కరూ నిర్వహించుకోవటానికి ముందుకు అధిక సంఖ్యలో వచ్చారని అన్నారు. తాళ్లూరు మండల కేంద్రంలో

కలసి మెలిసి ఎకతాటిగా నిలబడి మండలంలో పార్టీకి తిరుగులేదు అని నిరూపించారు. రాజకీయాలలో అవకాశ వాదులు ఉంటారని, పార్టీ అధికారంలో లేనప్పుడు వెళ్లిపోవటం అధికారంలో ఉన్నప్పుడు ఉండటం చేస్తుంటారు కార్యకర్తలకు ఎల్లప్పుడూ బూచేపల్లి కుటుంబం కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం అని అన్నారు. 2029లో మరలా వైఎస్ జగన్‌ను సీఎంగా చేసుకునేందుకు కృషి చెయ్యాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ 2019లో సీఎం వైఎస్ జగన్‌గా ఉన్న సమయంలో నవరత్నాలు ప్రవేశ పెట్టి అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను అదుకున్నాడని అన్నారు. పేద వాళ్ల కోసం మరలా సీఎం గా వైఎస్ జగన్‌ను చేసుకుందామని పిలుపునిచ్చారు. ముందుగా బ్రహ్మం గారి గుడి వద్ద ఉన్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ర్యాలీగా వచ్చి వెల్లంపల్లి రోడ్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కేక్‌ను కట్ చేసి, మహిళలకు చీరలను పంచి పెట్టారు. భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు టీవీ సుబ్బా రెడ్డి, మాజీ ఎంపీపీ గోళ్లపాటి మోషే, మాజీ జెడ్పీటీసీ ఎల్‌జీ వెంకటేశ్వర రెడ్డి, సర్పంచిల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనా రెడ్డి, కోట క్రిష్ణా రెడ్డి, సర్పంచిలు మందా చార్లేస్ సర్జన్, వలి, సుబ్బా రావు, టి ఎస్ వెంకట రామి రెడ్డి, బ్రహ్మ రెడ్డి, ఉప సర్పంచి మండల ఉపాధ్యక్షుడు పులి ప్రసాద్ రెడ్డి, కోట మన్నే రెడ్డి, కోట కోటి రెడ్డి, ఇడమకంటి రాజగోపాల్ రెడ్డి (గోపి అన్న), నాగార్జున, యారం రమణా రెడ్డి, రవి, కోట శ్రీనివాస రెడ్డి, విష్ణు, శరత్, అశోక్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గోపు శ్రీను, కటకంశెట్టి శ్రీను, కుమ్మిత నాగి రెడ్డి, జయ రామి రెడ్డి, పూనూరి దేవదానం, బాల క్రిష్ణా రెడ్డి, డగ్లస్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటరు, చందవరం బస్టాండ్ సెంటర్‌లలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఎంపీపీ ఉషామురళీ, నాయకులు, కార్యకర్తలతో కలిసి క్రిష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా భారీ కేకును కట్‌చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సేవకుడిగా మారి విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉద్యోగాలు, సంక్షేమం అన్ని రంగాలలో సుస్థిర పాలన అందించిన జగనన్న మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళలా జగనన్న వెంటే ఉంటారని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేలా పని చేద్దామంటూ పిలుపునిచ్చారు. అనంతరం భారీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, బత్తుల వెంకటసుబ్బయ్య, ఇండ్ల శ్రీనివాసులు, భీమిని వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వరరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, సయ్యద్ ముజాయిద్, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, వడ్లమూడి బుజ్జి, సైరాబాను, రహంతుల్లా, పాపా, కసిబిసి నాగరాజు, తాల్లూరు నగేష్, ముడమంచు చిన్న ముసలయ్య, గొంగటి పోలిరెడ్డి, వై. నాగేశ్వరరావు, నూనె రవికుమార్, చిలుకూరి నాగార్జునరెడ్డి, పులిమి గురవయ్య, గుడిపాటి నాసరయ్య, డోలా చంద్రా, పిక్కిలి అంకయ్య అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన షేక్ రేష్మ తన భర్త షేక్ అల్లాబగష్ టిబి వ్యాధి వల్ల గత కొన్ని నెల క్రితం షేక్ అల్లా బగష్ మరణించారు. ఆ పేద కుటుంబం ఇంటి అద్దెలు కట్టటానికి స్తోమత లేకదుర్భర పరిస్థితిలో జీవనం గడుపుతున్నారు. షేక్ రేష్మ షేక్ అల్లా బగష్ దంపతులకు ముగ్గురు సంతానం అందులో ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు. షేక్ రేష్మ స్వగ్రామం నంద్యాల పట్టణం వారి తల్లిదండ్రులు ఇరువురు చనిపోవడం ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించే వాళ్లు ఎవరు లేకపోయారు. ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలికి వారి స్వగృహం వచ్చి తెలపగా మహబూబ్ వలి ఆ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఒక సామాజిక సేవ కర్త. వీరి యొక్క సేవలను గమనించి జాతీయ, అంతర్జాతీయ, వివిధ రాష్ట్రాల మరియు ఎన్‌జిఓల అనే అవార్డులను ప్రధానం చేసినారు. వీరి యొక్క సేవలను గమనించి ఈ నెల 27వ తారీఖున ప్రపంచ మానవుల హక్కుల కమిషన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలిని భారత దేశ ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు అందించనున్నారు. సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, కరప్షన్ ఫ్రీ ఇండియా మరియు యోగ్దానం సహర సమితి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర -తాళ్లూరు : మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గుంటి గంగా భవాని వద్ద వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైసీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శి చాగం రెడ్డి, క్రిష్ణ చైతన్య రెడ్డి అన్నదానం నిర్వహించారు. మాజీ సీఎం అన్ని వర్గాల ప్రజలకు చేసిన మేలును వివరించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

పల్స్‌పోలియో కార్యక్రమం తనిఖీ

4500 మందికి పోలియో చుక్కలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని మునగపాడు, నాగిరెడ్డిపల్లి, వద్దిమడుగు గ్రామాల్లో ఆదివారం జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జాయింట్ డైరెక్టర్ రమేష్ తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల, గొట్లగట్టు ఆరోగ్యకేంద్ర పరిధిలోని అన్ని గ్రామాల్లో 4834 మంది పిల్లలకు చుక్కలు వేయాల్సి ఉండగా 4500 మందికి చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారులు ఎస్‌పి బాలయ్య, డాక్టర్ సురేఖలు తెలిపారు. సోమ, మంగళవారాల్లో ఇంటింటా తిరిగి సిబ్బంది చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

విశాలాంధ్ర-అర్ధవీడు : జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా మార్కాపురం బస్టాండ్లో జరిగిన వినియోగదార్ల సదస్సులో ఆర్.టి.సి.డిపో మేనేజర్ నరసింహులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వినియోగదార్ల సంఘాల అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ పాల్గొని ప్రసంగిస్తూ బస్టాండ్‌లో సలహాలు, ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటుచేయాలని, బస్సు వేళలను ఎంక్వయిరీకి టెక్నాలజీతో చెప్పే విధానం ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా ప్రయాణీకుల సంఘ అధ్యక్షులు ఆర్. కే.జీ. నరసింహం మాట్లాడుతూ బస్టాండ్‌లో వసతులు కల్పించాలని కోరారు. బిజేపి అధ్యక్షులు కృష్ణారావు మాట్లాడుతూ పల్లె ప్రాంతాలకు బస్సుల సంఖ్య పెంచాలని కోరారు.

పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మార్కాపురం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ట్రాఫిక్ సిబ్బందికి హెల్మెట్‌లు, ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. త్వరలో దోర్నాల బస్టాండ్, కంభం బస్టాండ్, కోర్ట్ సెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డీవో, డీఎస్పీ, సీఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి గ్లోజ్‌లు, ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో అంగన్వాడీ సిబ్బందికి స్మార్ట్ ఫోన్‌లను పంపిణి చేశారు.

ఘనంగా శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర-మార్కాపురం : ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మేడా బద్రినాథ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీనివాస గానామృతం కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. మల్లికా ప్రసాద్ బక్త బృందం వారిచే కళ్యాణ మహోత్సవం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. సుమారు 4 గంటల పాటు జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి నామస్మరణతో కళ్యాణ వేదిక ప్రాంగణం మారుమ్రోగిపోయింది. శ్రీనివాస కళ్యాణం సందర్భంగా స్వామివారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, వైసీపీ స్టేట్ సెక్రటరీ డాక్టర్ మీర్జా షంషీర్‌ఆలీబేగ్, మునిసిపల్ చైర్మన్ సీహెచ్ బాలమురళీకృష్ణ, బీసీ సంఘం జాయింట్ ప్రధాన కార్యదర్శి పీఎల్‌పి యాదవ్, మునిసిపల్ వైస్ చైర్మన్ సీహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వైసీపీ మండల అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, రాష్ట్ర టీడీపీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, నియోజకవర్గ వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బొగ్గరపు శేషయ్య, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు తదితరులు ఉన్నారు. ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను బాగా ఆకట్టుకున్నాయి. మేడా బద్రి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వివాహ వేడుకల్లో గంగసాని

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : పామూరు మండలం వగ్గంపల్లి గ్రామంలో ఆదివారం షేక్ ఖాజావలి కుమారుడు ఖాజా రసూల్ వివాహ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ఉపాధ్యాయుల విభాగం జిల్లా అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఏలిక అచ్చయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, షేక్ షబ్బర్, షేక్ బడే, షేక్ మహమ్మద్, షేక్ రసూల్, రెక్కలసాయి, షేక్ ఆరిఫ్, నాగి రసూల్, మన్నం మాధవ, షబ్బర్, చింతలపూడి మల్లికార్జునరెడ్డి, ఉడుముల కృష్ణారెడ్డి, గంధం దాస్, గంధం యెలియేజర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి దేవస్థానం పునఃనిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలోని చిన్నగొల్లపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామిల దేవస్థానము పునర్నిర్మాణము కొరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నిర్మాణమునకు సీజీఎఫ్ నిధుల నుంచి 75 లక్షలు మంజూరు కాగా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ క్రింద 25 లక్షలు చెల్లించవలసి యున్నది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో మొదటిగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పది లక్షలు చెక్కును ఆలయ కార్యనిర్వహణాధికారికి అందజేశారు.

ఎమ్మెల్యే 'ఉగ్ర'కి సానికొమ్ము శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా సేవకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని జిల్లా అధ్యక్షులుగా ప్రకటించడం పట్ల హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధితో పాటు రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమై తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లాకు, కనిగిరికి మంచి సేవకుడిగా ఉగ్రనరసింహారెడ్డి పేరు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

పోలియో రహిత సమాజం కోసం పాటుపడాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి అన్నారు. తాళ్లూరు పీహెచ్‌సీలో ఆదివారం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఐదేళ్ల లోపు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కోరారు. వైద్యులు డాక్టర్ రాజేష్ యాదవ్, సీహెచ్‌ఓ ఎవీ రమణమ్మ, పిహెచ్‌ఎన్ విజయమ్మ, సూపర్ వైజర్ రవి, మాలతి, ఫార్మాసిస్ట్ రమేష్, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. తాళ్లూరు పీహెచ్‌సీ పరధిలో 98.6 శాతం అనగా 2192 మంది గాను 2162 మందికి పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి ప్రవీణ్ తెలిపారు. తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరధిలో 97.11శాతం విజయవంతం అయినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక తెలిపారు. 2741 మందికి గాను 2662 మందికి పోలియో చుక్కలు వేసినట్లు చెప్పారు. రెండు రోజుల పాటు డోర్ టు డోర్ సర్వే చేసి మిగిలిన శాతం కూడ విజయవంతం చెస్తామని చెప్పారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్‌ఈఓ చంద్రవేఖర్ బాబు, పీహెచ్‌ఎన్ రమణమ్మ, హెచ్‌వీ సుశీల, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జంకె నివాసం వద్ద జగన్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-అర్ధవీడు : పట్టణంలోని మాజీ శాసనసభ్యులు, ఏపీ ఐఐసీ మాజీ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ వైయస్‌ఆర్ సీపీ పరిశీలకులు జంకె నివాసం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి 54వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

22న హిందు సమ్మేళనం

విశాలాంధ్ర-అర్ధవీడు : స్వశక్తి హిందూ స్వాభిమాన్ నిర్మాణం కొరకు హిందూ సమ్మేళన కార్యక్రమానికి వందలాదిగా తరలిరావాలని హిందు సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు మండల ప్రజలను కోరారు. మండల పరిధిలోని తిప్పాయపాలెం గ్రామంలోని శ్రీ పార్వతి సమేత మునీశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని సమితి సభ్యుల ఆధ్వర్యంలో 22వ తేది సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణస్వామి, చిరంజీవి స్వామి, ప్రధాన వక్త కొత్త రామకృష్ణ పలువురు స్వామీజీలు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారని మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హిందూ సమ్మేళన కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-అర్ధవీడు : మార్కాపురం పట్టణంలోని స్థానిక కమలా హైస్కూల్ నందు అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కమలా హైస్కూల్ స్కూల్ సీబీఎస్‌ఈ అకడమిక్ డైరెక్టర్ పి.సింధూజా మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్ ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి క్రాస్ కంట్రీ అండర్ 16,18,20 బాల బాలికలు, సీనియర్ మెన్ 1అండ్ ఉమెన్ పాల్గొని తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి సెలక్ట్ అయినట్లు అథ్లెటిక్స్ కోచ్ రాజు నాయక్ తెలిపారు. విజేతలుగా నిలిచిన వారు ఏపీ క్రాస్ కంట్రీ పోటీలు 24వ తేదీన కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో కమలా హైస్కూల్ పీడీఎస్ రజనీస్ శ్రీకాంత్, సిద్దు, శ్రీహర్ష హరిలాల్ నాయక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై జేడీ శీలం ఆగ్రహం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై ఎన్డీఏ ప్రభుత్వంపై మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యులు జేడీ శీలం తీవ్రంగా ఖండించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రసిద్ధి పొంది, భారత రాజ్యాంగం ద్వారా ఆగస్టు 25వ తేదీన 2005వ సంవత్సరములో అమలులో పెట్టబడిందన్నారు. ఈ పథకం దారిద్ర్య రేఖ దిగువనున్న వారికి పనులను కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందింపచేసే దిశగా ప్రవేశపెట్టబడిందన్నారు. ఈ పథకం దేశంలో ధనిక, పేద వ్యత్యాసాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించేందుకు కృషి చేస్తుందన్నారు. అలాంటి పథకం యొక్క పేరును ఎన్డీఏ ప్రభుత్వం పేరు మార్చడం అత్యంత హేయమైన చర్య అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఒకసారి పునరాలోచించాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ ఉపయోగించుకొని ఎలక్షన్ గెలవడం వాళ్ళు నేర్చుకున్నటువంటి విద్య అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎలక్షన్స్ నిర్వహించాలి అంటే భయం పట్టుకుందని ఎవరు ఓటు వినిగించుకున్నా వారి ఓటు ఎటు వెళ్ళుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని ఇవివి పాడ్స్ పద్ధతి వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులపై ఈడి ప్రయోగిస్తున్నారని కోర్టు వారిని నిర్దోషులు గానే తేల్చిందన్నారు. రాష్ట్రం విడిపోయిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ ఎంపీలు మిత్రపక్ష పార్టీల వారు మాట్లాడలేని పరిస్థితుల్లో ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా అంజిబాబు తీవ్రంగా ఖండించారు. ఆ సమయంలో కేంద్ర మంత్రిగా మీ అన్నయ్య చిరంజీవి ఉన్నారు ఆయనను మీరు ఎందుకని ప్రశ్నించలేకపోయారన్నారు. రెండు ప్రభుత్వాలు మారినా కూడా పోలవరాన్ని నేటికీ నిర్మించలేక కూటమి ప్రభుత్వం, గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా బాబురావు ఎస్వీఆర్ కుమార్, బక్క రోశయ్య, శీలం సాగర్, దోనెపూడి రవి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టినరోజు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన సందర్భంగా బాపట్ల వెంగల్ విహార్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ నాయకులుతో కలసి కేక్ కట్ చేశారు. వైఎస్ జగన్మోహ రెడ్డి దేశ రాజకీయాల్లో టార్చ్ బేరర్ అని ప్రజలకిచ్చిన మాట కోసం ఒక్కడే ప్రయాణం మొదలు పెట్టి ప్రజలకిచ్చిన మాట కోసం ఒక్కడే అలవికాని కష్టాలను అనుభవించాడని భరించాడన్నారు. ఆ ఒక్కడే వ్యక్తి నుంచి మహా శక్తిగా ఎదిగి దేశమంతా అబ్బుర పడేలా జనరంజక పాలన చేశాడన్నారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసీపీ శ్రేణులు నియోజకవర్గంలో అన్ని గ్రామాలులో ఘనంగా వేడుకలు నిర్వహిస్తూ, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకిరాఘవరెడ్డి, జోగి రాజా, మాల్యాద్రి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం చందోలులో పిట్టలవానిపాలెం మండల వైసీపీ యువజన అధ్యక్షుడు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రెండు బల్లలసును బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆరిఫుల్లా, బాషు, షేక్ సిలార్, జహీర్, జుబేర్, లియాఖత్, ఇమ్రాన్, ఫిరోజ్, బాజీ బేగ్, సుమంత్, ముస్తఖీం, ఆదిల్, సాహిల్ తదితురులు పాల్గొన్నారు.

గోగినేనివారిపాలెం గ్రామాన్ని కలెక్టర్, ఎస్పీలు సందర్శించాలి

- విచారణాధికారిగా కనిగిరి డీఎస్పీని నియమించాలి
- బుల్లెమ్మ హత్య కేసులో దోషులకు శిక్ష పడాలి
- దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత మహిళ పులి బుల్లెమ్మ హత్య కేసులో పోలీసు కుక్కలు ఊర్లోకి వెళ్లడంపై పోలీసులు దర్యాప్తు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ బుల్లెమ్మను హత్య చేసిన నిజమైన హంతకుల్ని అరెస్టు చేయాలన్నారు. గురువారం రాత్రి మాల సామాజిక వర్గానికి చెందిన పులి బుల్లెమ్మ హత్య జరిగిన పొదిలి మండలం, గోగినేనివారిపాలెం గ్రామాన్ని కలెక్టర్ ఎస్పీలు విధిగా సందర్శించాలన్నారు. ఈ నేపథ్యంలో నేపథ్యంలో శనివారం తాను గోగినేనివారిపాలెం వెళ్ళి బాధితులతో, స్థానికులతో, పోలీస్ అధికారులతో మాట్లాడి, పరిశీలించిన అంశాల గురించి మీడియాకు వివరించారు. పులి బుల్లెమ్మకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానమని, వీరిలో ఇద్దరికి వివాహం అయ్యిందని, చిన్న కుమారుడికి వివాహం చేయాల్సి ఉందని, భర్త

మల్లికార్జున 4 నెలల క్రితం మరణించారని, 49 సంవత్సరాల బుల్లెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటుందన్నారు. ఒంటరిగా ఉంటున్న పులి బుల్లెమ్మపై కోరిక పెంచుకున్న వ్యక్తులు, బుల్లెమ్మ నిరాకరించడంతో హత్య చేసినట్టుగా భావిస్తున్నానన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి గోపి తదితరులు ఉన్నారు.

అస్మిత కిక్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరులోని బాలాజీ ఐఐటీ మెడికాన్ స్కూలులో 109వ అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అతిథులుగా కిక్ బాక్సింగ్ ఏపీ జనరల్ సెక్రటరీ నరేంద్ర ఆచారి,ఏపీ స్పోర్ట్స్ కమిషన్ ఛైర్మన్ సుధీర్, టీడీపీ నేతలు చేవూరి వాసురెడ్డి,గద్దం సుబ్బారెడ్డి,రిటైర్డ్ ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి,కేసరి చెన్నారెడ్డి హాజరయ్యారు.తొలుత పాఠశాల డైరెక్టర్ కొండారెడ్డి లక్ష్మారెడ్డి అతిథులతో కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించారు.వంద మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని,తమ విన్యాసాలు ప్రదర్శించారు..ఈసందర్భంగా అతిథులకు శాలువాలతో సత్కరించారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పేదవారి సంక్షేమం కోసం ఆజన్మాంతం కృషిచేసిన గొప్ప నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అతని కుమారుడిగా అతని ఆశయాలను కొనసాగిస్తూ సుపరిపాలన ప్రజలకు అందించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఎస్సీసెల్ మాజీ కార్యదర్శి చౌటూరి రమేష్ అన్నారు.ఆదివారం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు దుప్పట్లు,అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చినిగే సువర్ణ రాజు, అమర్తలూరి ఆనందప్రసాద్,కట్టుపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పట్టణంలోని రైల్వేపేట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రిబ్బన్ కత్తిరించి కలెక్టర్ ప్రారంభించారు.చిన్నారులకు ఆయనే స్వయంగా పోలియో చుక్కలు వేసి,గుర్తు వేశారు. పోలియోను బాపట్ల జిల్లా నుంచి తరిమి వేయాలని కలెక్టర్ చెప్పారు.పోలియో రహిత భారత్ దేశం నిర్మాణానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమం జయప్రదంగా సాగితే దేశంలో ఎక్కడ పోలియో లేకుండా అంతం చేయవచ్చన్నారు.దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్నట్లు వివరించారు.రెండు చుక్కల పోలియో మందు వేయడం ద్వారా చిన్నారుల జీవితాలను కాపాడగలమన్నారు.జిల్లా వ్యాప్తంగా 1,315 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1.45లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం అన్నారు.జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయడానికి ఆదివారం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు.

ప్రజలకు అర్థమయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు ఆదివారం చేరుకున్నారు. కలెక్టర్,ఆయన సతీమణి భూమిక చంద్రలాలీ కలిసి ఆయన కుమారుడు బెవిన్ కిరాయుకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించారు.ఇలాగే ప్రతి పిల్లవాడికి తల్లిదండ్రులు ఇద్దరు కలిసి వెళ్లి పోలియో చుక్కల మందు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ,ఆర్డిట పి.గ్లోరియా,ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్,తహసిల్దార్ షాలీమా పాల్గొన్నారు.

సీపీఐకు వందేళ్ల చరిత్ర

- ఏల్చూరులో సీపీఐ జెండా ఆవిష్కరణ
- బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ హాజరు

విశాలాంధ్ర - సంతమాగులూరు : వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక విప్లవకార రాజకీయ పార్టీ సీపీఐ అని బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు.ఏల్చూరులోని మాబునగర్ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణను నిర్వహించారు.సింగరకొండ,మండల సమితి కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి,సీపీఐ జిందాబాద్ అంటూ నినదించారు.ఈసందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ సీపీఐ శత దినోత్సవ ఉత్సవాలు పురస్కరించుకొని ఈనెల 20 నుంచి 26 వరకు పార్టీ అన్ని శాఖలలో జెండాలు ఆవిష్కరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఖమ్మంలో జరగనున్న వందేళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ ఉత్సవాలకు పార్టీ శ్రేణులు,ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా సమస్యలు పట్టడం లేదని విమర్శించారు.ఉపాధి పథకం పేరులో మహాత్మాగాంధీ పేరు తొలగించారని మండిపడ్డారు.రాష్ట్రంలోనూ వైద్య కాలేజీలను పీపీపీ విధానాన్ని అవలంభించడం పేదలకు వైద్యాన్ని,విద్యార్థులకు విద్యను దూరం చేసినట్లేనని అభిప్రాయం వ్యక్తం చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు కల్పిస్తామని చెప్పిన రెండు కోట్ల ఉద్యోగ,ఉపాధి కల్పన ఏమైందని ప్రశ్నించారు.ఎన్డీయే,కూటమి ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిని ఎండగట్టాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేత షేక్ ముస్తఫా,మహిళా సమాఖ్య సంఘం జిల్లా కోకన్వీనర్ మేకల వెంకాయమ్మ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మేకల రమణయ్య,గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ షంషూన్ బి,పెద్దిరాజు పాల్గొన్నారు.

అక్కిరాజు సుందర రామకృష్ణకు కళా పురస్కారం

విశాలాంధ్ర - అద్దంకి : పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత కళా పురస్కారం 2025 కార్యక్రమం పుట్టం రాజు కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించారు.పద్య కవి సినిమా నటులు గాయకులు అధ్యాపకులైన అక్కిరాజు సుందర రామకృష్ణకు విస్తృత కళా పుష్కారాన్ని ప్రధానం చేశారు.కార్యక్రమానికి వారణాసి రఘురామ శర్మ సభాధ్యక్షులుగా వ్యవహరించారు.అక్కిరాజు సుందర రామకృష్ణకు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.పుట్టం రాజు మాట్లాడుతూ సాహిత్య సంగీత నాటక రంగ సేవలు అనన్య సాధారణమని కొనియాడారు. అక్కి రాజు సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శమని ప్రశంసించారు.

చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక బొమ్మల సెంటర్,బస్టాండు వివిధ పాఠశాలలలో ఏర్పాటుచేసిన ప్రాంతాలలో పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాల లోపు వయసుగల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయటం జరిగింది.డాక్టర్ పృథ్వీరాజ్ నేతృత్వంలో ఆరోగ్య,ఆశా వర్కర్లు,అంగన్వాడీలు పోలియో చుక్కలు వేశారు.కార్యక్రమాన్ని పర్చూరు నియోజకవర్గ మానిటరింగ్ టీం డాక్టర్ సాదిక్, ఎం.ప్రదీప్ కుమార్,సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.కార్యకరమాన్ని రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణ మోహన్ ప్రారంభించారు.పర్చూరు,పరిసరప్రాంతాల్లోని పోలియో కార్యక్రమ సిబ్బంది 130 మందికి రోటరీ సభ్యుడు దండా శ్రీనివాసరావు భోజన ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు ,కోశాధికారి పంబి సదానంద రెడ్డి,సభ్యులు కొల్లా నరేంద్ర కుమార్,నాగుబడి సుబ్బారావు,పోలిశెట్టి చంద్రశేఖరరావు,కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు,కారుమూడి సుబ్బారెడ్డి,గ్రామస్తులు,కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని రేణింగవరం గ్రామంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ సేవాట్రస్ట్ సభ్యులు,సేవా బంధువుల సహకారంతో శీతాకాలం మంచు చలి బాగా పెరుగుతున్న సందర్భంగా పేదవారికి చలికి రక్షణగా నూలు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లును ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ యొక్క సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ట్రస్ట్ అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించుకుని రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, ట్రస్ట్ సభ్యులతోపాటు మరి కొంతమంది సేవా బంధువుల సహకారంతో పేదవారికి దుప్పట్లు సమకూర్చడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా మా ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతో పాటు కలిసి వచ్చే సేవా బంధువులను కలుపుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసులు,పంగులూరు మండల సంఘ అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు,ట్రస్ట్ ఉపాధ్యక్షులు కొండముది ఆంజనేయులు,ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపాటి నాగేంద్రప్రసాద్,కోశాధికారి రావినూతల శ్రీనివాస్ (సాఫ్ట్‌వేర్) పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారని వారు తెలిపారు.

గురిజేపల్లిలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర - సంతమాగులూరు : గురిజేపల్లి అంబేద్కర్ యూత్,గ్రామ పెద్దల సహకారంతో రాష్ట్ర స్థాయి టెన్నీబాల్ క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటరమణ, శ్రీను, ఉపసర్పంచ్ గుంటి పెద్దబ్బాయి అతిథులుగా విచ్చేసి,క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి తొలి మ్యాచ్ ప్రారంభించారు.మొత్తం 24 జట్లు తలపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు వరుసగా ప్రథమ రూ.లక్ష,ద్వితీయ రూ.70వేలు,తృతీయ రూ.50వేలు,నాలుగో రూ.30వేలు నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు.వాటితో పాటు ఉత్తమ బౌలర్,బ్యాటర్,ఫీల్డర్ బహుమతులు అందజేస్తామని చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకంపై అపోహలు



విశాలాంధ్ర - సంతమాగులూరు : మక్కెనవారిపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకంపై కేవలం అపోహలు మాత్రమే అని సంతమాగులూరు మండల ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు,దార్ల దినేష్ కుమార్ తెలిపారు.ఇటీవల ఓ డిజిటల్ మీడియా ద్వారా స్కూల్లో మధ్యాహ్నం భోజనం బాగలేదని ఓ వీడియో వైరల్ కావడంపై ఎంఈవో వివరణ ఇచ్చారు.ఇప్పటికే ఆర్ఐ రామారావు ఆ స్కూలుకు వెళ్లి ఆహార పదార్థాలు రుచి,శుచిని పరిశీలించారు.తాను కూడా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నానని చెప్పారు.ఈ విషయంలో సదరు విద్యార్థినులు తాము స్కూలులోనే భోజనం చేస్తామని,అన్ని పదార్థాలు బాగానే ఉన్నాయని తెలియజేశారు.దీనిపై ఉన్నతాధికారులకు నివేదికఅందజేసి,వారి సూచనలు మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

లోపభూయిష్టంగా వంద రోజుల ప్రణాళిక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యాశాఖ పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజులు ప్రణాళిక లోపభూయిష్టంగా ఉన్నదని జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రోపాధ్యాయసంఘం ఎస్టీయూ బాపట్ల జిల్లా శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న వందరోజుల ప్రణాళిక ఆదివారాలు,పండుగ సెలవు దినాలలో కూడా ఉండడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు విశ్రాంతి లేకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు.స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అభ్యసించినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతుంటే అందుకు భిన్నంగా అవిశ్రాంతంగా చదవడం,మార్కులే ప్రతిభకు కొలమానంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖాధికారులు తీరు ఆక్షేపణీయం అన్నారు.ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు పరీక్ష పెట్టి మరుసటి రోజు ఉదయం 10 గంటల కల్లా మార్కులను అప్లోడ్ చేయాలనడం కడు శోచనీయమని అప్లోడ్ చేయడం చాలా కష్టంతో కూడుకుందని నెట్వర్క్ సరిగా పనిచేయడం లేదని పేర్కొన్నారు.వందమంది 10వ తరగతి విద్యార్థులు ఉంటే పేపర్లు కలెక్ట్ చేసి ఆన్లైన్లో అప్లై చేయడం చాలా కష్టంతో కొడుకుందని,ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ అయిన,మార్కులు తగ్గినా ఉపాధ్యాయులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని వెబెక్స్ సమావేశాల్లో బెదిరించడం సరికాదన్నారు. విద్యాశాఖలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం అమలకు మండల స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఇప్పటికే అనేకమంది విద్యాశాఖకు చెందిన అధికారులతో పర్యవేక్షణ కొనసాగుతుండగా 100 రోజుల ప్రణాళిక పర్యవేక్షణను విద్యాశాఖకు సంబంధం లేని అధికారులకు అప్పగించాలనుకోవడం అభ్యంతరకరం అన్నారు.ప్రణాళిక అమలు మొదలైన ఇంతవరకు జిల్లా పరిషత్ ద్వారా విద్యాజ్యోతి మెటీరియల్ అందించలేదని, విద్యార్థులకు సాయంకాలం అందించే అల్పాహారానికి నిధులు మంజూరు చేయలేదని,ఉదయం ఏడు గంటలకు ఇంటి నుండి బయలుదేరిన విద్యార్థులు తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరే సమయం అవుతుందని విద్యార్థులకు సరైన ఆహారం,విశ్రాంతి ఇవ్వకుండా చదువుల ఒత్తిడికి గురిచేస్తే మంచి ఫలితాలు సాధించడం ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తన విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని ప్రతి ఉపాధ్యాయుడు బాగా పనిచేస్తు న్నారని కానీ అధికారులు ఒత్తిడి,తల్లిదండ్రుల సహకార లేమితో ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధ్యాయులు బోధనేతర కార్యక్ర మాలతో విలువైన బోధన సమయాన్ని కోల్పోతు న్నామని ఆందోళనలో ఉండగా ముస్తాబు వంటి మరిన్ని బోధనేతర కార్యక్రమాలతో విద్యను ఇంకా ఇంకా దూరం చేస్తున్నారని విద్యార్థుల వ్యక్తిగత శ్రద్ధ పట్ల ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొన్నారు.అదే సమయంలో రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా ఉన్నాయని ఎస్సీఇఆర్టీ రూపొందించిన పాఠ్య ప్రణాళికకు కేవలం ఒక పూట కేటాయించి మధ్యాహ్నం నుంచి గ్యారెంటెడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం అమలు చేయమని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.కేవలం ఒక పూట సమయంలో ఎస్సీఇఆర్టీ సిలబస్ పూర్తి చేస్తే విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగు పడతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విద్యాశాఖ అధికారుల వింత నిర్ణయాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యా సంబంధిత ఘర్షణకు లోనవుతున్నారని ఇది మంచి పరిణామం కాదన్నారు. ప్రస్తుత విధానం చదువు అనే మూల లక్ష్యం నుంచి తప్పుకొని డేటా ఎంట్రీ,యాప్‌ల వైపు సాగుతుందని రాష్ట్రస్థాయి అధికారులు ఇప్పటికైనా హడావుడి నిర్ణయాలు కాకుండా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐచ్ఛిక,స్థానిక సెలవుల నుండి పదవ తరగతి పరీక్షల విధుల కేటాయింపు వరకు ప్రతి నిర్ణయం రాష్ట్రస్థాయి అధికారులే తీసుకుంటున్నారని స్థానిక విద్యాశాఖ అధికారులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని వాపోయారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న అధికార వికేంద్రీకరణకు విద్యాశాఖలో ప్రాధాన్యత లేకపోవడం దురదృష్టకరమని,ఈ సమయంలో ఉపాధ్యాయ సంఘాలు,విద్యావేత్తలతో చర్చించి ఒక ప్రణాళికాబద్ధకమైన విద్యావిధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పివి నాగరాజు,జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ నూరుబాషా సుభాని,రాష్ట్ర కౌన్సిలర్స్ గుగ్గిలం ఉదయ శంకర్,డివి సుబ్బారావు,రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వంకా ప్రభాకరరావు,తోట శివయ్య, శివాంజనేయులు, ఏవి నారాయణ,బుజ్జిబాబు, ఓ.శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దృఢ సంకల్పంతో విజయం తథ్యం

- ఎంపీడీవో రవిబాబు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ డే వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేపల్లె మండలం డెవలప్మెంట్ ఆఫీసర్ రవిబాబు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శిశు తరగతి విద్యార్థుల తమ తమ నైపుణ్యంతో క్రీడా నృత్యాలు అందరిని ఆకర్షించాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విచ్చేసిన రవిబాబు మాట్లాడుతూ దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం ఉన్నచోట జయం వరిస్తోందని, పాఠశాల యొక్క అభివృద్ధి క్రమశిక్షణతో కూడిన విద్య,అన్ని రంగాలలో మౌంట్ ఫోర్ట్ అంటే విద్యలో తల ఎత్తి చూసినట్లు ముందంజలో ఉండటం గొప్ప విషయమని హైస్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం తరగతుల వారీగా విద్యార్థులు తమ తమ క్రీడా నృత్యాలు ప్రదర్శించారు.ఈ విద్యా సంవత్సరం అనేక రంగాలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు,మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ క్రాంతి,పాఠశాల పూర్వ విద్యార్థిని వి.రమ్య,పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

న్యూ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సమాజంలో పేదవారికి చేతనైన సాయం చేసినప్పుడే జన్మకు సార్థకత చేకూరుతుందని న్యూ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ గుండాల రవి అన్నారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చెరుకుపల్లి హరిజనవాడలోని 60 మంది పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుస్తులు కేవలం వస్త్రాలు కాదని పిల్లలకు గౌరవం,ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై కొత్త ఆశను అందిస్తాయన్నారు.క్రిస్మస్ పండుగ ప్రేమ, దయ అనే బంధాలకు ప్రతీక అన్నారు.నిరుపేదలను కనికరించువాడు యెహోవాకు అప్పు ఇచ్చువాడు అనే వాక్యాన్ని గుర్తు చేస్తూ ఈ పండుగ పేదలతో జరుపుకునే పండుగ అన్నారు.ఈ సంస్థ స్థాపన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం పేద పిల్లలను ఆదుకోవడం,నిరాశలో ఉన్న వారిని ప్రోత్సహించడం,సమాజంలో వెలుగులు నింపటం అన్నారు.ఒక పిల్లవాడిని ఆదుకుంటే కుటుంబంలో ఒక తరం భవిష్యత్తు మారే అవకాశం ఉంటుందన్నారు.ఈ పిల్లలకు యెహోవా మంచి తెలివిని,జ్ఞానము, ఆరోగ్యము,మంచి నడవడిక,మంచి భవిష్యత్తు ఇచ్చి ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి గుండాల మోహన్రావు,దానియేలు,కంచర్ల సుధాకర్ రావు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ముస్లిం సమైక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని బృందావనం కాలనీలో ముస్లిం ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లా బక్షి, ప్రతినిధులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రచార కార్యదర్శి పఠాన్ మహమ్మద్ ఖాన్,షేక్ రహమతుల్లా పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్గనైజేషన్ కోశాధికారి జోగి సువర్ణ రాజు అన్నారు.బాపట్ల పట్టణం శారదాపూరి కాలనీకి చెందిన కలవకొల్లు వెంకటలక్ష్మి అనే వృద్ధురాలు పక్షవాతంతో బాధపడుతుండడంతో వైద్య ఖర్చులకోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఎటువంటి జీవనాధారం లేక ఇబ్బందులు పడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా ఎన్నో సమస్యలు పడుతున్న వృద్ధురాలికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ,పెద్దమల్లు శ్రీకాంత్,బండ్రెడ్డి అంకమ్మరావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల వార్షిక ఆత్మీయ సమావేశం



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుల వార్షిక ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివ రావు పాల్గొనటం సంతోషదాయకం బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి తెలిపారు.బాపట్ల మండలం పాండురంగాపురం సముద్రతీరాన బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మాజీ సైనికుల కుటుంబ సభ్యులతో జరిగిన వార్షిక ఆత్మీయ సమావేశానికి తాండ్ర సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు,జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రెటరీ పీటా సారథి,జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్,నిజాంపట్నం అసోసియేషన్ ప్రతినిధి నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ శతాబ్ది జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల టౌన్ : సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చీరాల హరిప్రసాద్ నగర్ సెంటర్‌లో ఆదివారం సీపీఐ వంద సంవత్సరాల జెండా ఆవిష్కరణ జరిగింది. బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బత్తుల శామ్యూల్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ మేడ వెంకట్రావు పాల్గొన్నారు. చీరాల నియోజకవర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ బాబు హాజరయ్యారు. మండల కార్యదర్శి కామ్రేడ్ సైకం రాజశేఖర్, పట్టణ శాఖ కార్యదర్శి కామ్రేడ్ ఎం.సాంబశివరావు, ఈపూరుపాలెం శాఖ సహాయ కార్యదర్శి రామేశ్వర కుమార్ చీరాల ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారావు, భానుప్రకాష్ సివిల్ సప్లై ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాసిపైడయ్య, చీరాల పాయింట్ యువ నాయకత్వం మేస్త్రి సంఘం అధ్యక్ష కార్యదర్శులు అప్పన్న, శ్రీను సీపీఐ నాయకులు, కార్యకర్తలు హాజరై శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

తుఫాన్ బాధితులకు నెస్లీ కంపెనీ చేయూత

విశాలాంధ్ర - బాపట్ల : తుఫాన్ బాధితులకు నెస్లీ కంపెనీ తనవంతు చేయూత నందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ఎస్టీ కుటుంబాలకు నెస్లీ కంపెనీ నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. తుఫాన్‌కు దెబ్బతిన్న జిల్లాలోని 600 ఎస్టీ కుటుంబాలకు 13 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. నిరుపేదలైన ఎస్టీలను గుర్తించి బాధ్యత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. రైల్వేపేటలో 65 కుటుంబాలకు అందించడం శుభపరిణామం అన్నారు. ముమ్ముందు మరిన్ని సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అబ్బులు, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, నెస్లీ కంపెనీ అధికారి వసీమ్ పాల్గొన్నారు.

అలరించిన సంప్రదాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యవసాయ విద్యార్థులకు విద్యా నైపుణ్యం, కెరీర్ గైడన్స్, సాహిత్య కార్యకలాపాలలో శిక్షణ, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయ డం, వారిలో నిగూఢమై ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వారి ప్రతిభను ప్రపంచానికి తెలియ జేయటం ప్రధాన లక్ష్యాలుగా స్థాపించబడిన ఏ జనరేషన్ ఫర్ హంగర్ చేంజ్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాపట్ల వ్యవసాయ కళాశాలలో సంప్రదాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థి దశలోని ఈ రోజును భారతీయ సంప్రదాయానికి అంకితమిస్తూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఒడిశా, నాగాలాండ్, జార్ఖండ్‌లతోపాటు పలు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఆకర్షణీయమైన తమ సంప్రదాయ వస్త్రధారణలతో వేడుకకు మరింత వన్నె చేకూర్చారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత విద్యార్థులకు పూర్వ విద్యార్థులు జూమ్ ద్వారా తమ శుభాకాంక్షలు తెలుపగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వినూత్న మార్గాలను ఎంచుకొని ప్రజలను మోసం చేస్తూ బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. క్రిస్మస్, నూతన సంవత్సరాలను ఆసరాగా చేసుకొని క్రిస్మస్ గిఫ్ట్, న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో సైబర్ నేరగాళ్లు అపరిచిత లింక్‌లు, ఎపీకే ఫైల్‌లను ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికలలో పోస్ట్ చేస్తున్నారన్నారు. వాటిని క్లిక్ చేస్తే ఖాతాలోని డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేస్తున్నారని ఎస్పీ తెలిపారు. అపరిచిత లింక్‌లు, ఎపీకే ఫైల్‌లను క్లిక్ చేసే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు అమాయక పౌరులను మోసం చేసి నగదు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితుల నుండి వచ్చిన లింక్‌లు, ఎపీకే ఫైల్‌లను క్లిక్ చేయవద్దని, అలాగే మీ వ్యక్తిగత సమాచారం అయిన పాన్, ఆధార్ కార్డ్‌ల నంబర్‌లు, వాటి ఫోటోలు, బ్యాంకు ఖాతా గురించిన సమాచారం తదితర వివరాలను అపరిచిత లింక్‌లలో పంచుకోవద్దని హెచ్చరించారు. మీ ఫోన్ నంబర్ ఆధారంగా కూడా మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బులు ఖాళీ అయ్యే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు.

బాపట్ల లోక్ సభ టీడీపీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సలగల, నక్కల రాఘవ

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశంపార్టీ బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సలగల రాజశేఖర్‌బాబు, నక్కల రాఘవులు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు నియామకం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం బాపట్ల లోక్‌సభ పరిధిలో టీడీపీని మరింత బలోపేతం చేయడంలో కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

- బీసీ నేతకు సముచితస్థానం

పర్చూరు నియోజకవర్గం నుంచి యాదవ సామాజికవర్గానికి చెందిన రాఘవకు సముచిత స్థానం లభించింది. పర్చూరు నియోజకవర్గ చినగంజాం మండలం కడవకుదురు చెందిన రాఘవ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరికి రాఘవ అత్యంత సన్నిహితుడు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ యాదవ సాధికార కన్వీనర్‌గా ఉన్నారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఎవరైనా గంజాయి క్రయవిక్రయాలు లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్‌బీ-2 ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో బాపట్ల, చీరాల పోలీసులు, జీఆర్పీ, ఈగల్ సెల్ సిబ్బంది, పోలీస్ జాగిలాలతో సంయుక్తంగా ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో సోదాలు నిర్వహించడం జరిగింది. బాపట్ల నుంచి చీరాల వరకు నిర్వహించిన ఈ సోదాల్లో ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అక్రమ రవాణాకు పాల్పడుతున్న కేరళ రాష్ట్రానికి చెందిన అసిన్ శిబూ (23) అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇతడు విజయనగరం నుంచి కేరళకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో గంజాయి సంబంధిత కేసుల్లో అరెస్టైన నిందితులపై నిఘా ఉంచామని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి సంబంధిత కేసుల్లో పట్టుబడిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో షీట్లు తెరవడం జరిగిందని, ఇప్పటి వరకు 228 మందిపై షీట్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. యువత భవిష్యత్తును అంధకారంగా మార్చుతున్న గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. నిర్మానుష్య ప్రదేశాలు, గంజాయి సేవించడానికి అనువుగా ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రైన్లను కూడా క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఒక్కసారి ఎంపిక జీవితాంతం నమ్మకం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాల ప్రాంతం అంటేనే హ్యాండ్లూమ్ చీరల పరిమళం. తరతరాలుగా నేస్తున్న మగ్గాల శబ్దమే ఇక్కడి జీవన సంగీతం. ఆ సంప్రదాయానికి నేటికీ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది సత్యనారాయణ హ్యాండ్లూమ్స్. ప్రొ.సిద్ధి హనుమాన్ రమేష్ ఆధ్వర్యంలో స్వంత మగ్గములపై తయారు చేయబడును అనే నమ్మకమైన హామీతో ఈ సంస్థ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకుంటోంది. యంత్రాల హడావుడిలో చేతి పనికి విలువ తగ్గుతున్న ఈ రోజుల్లో, సత్యనారాయణ హ్యాండ్లూమ్స్ మాత్రం నాణ్యతపై రాజీపడటం లేదు. కుప్పడం, కంచిపట్టు, కొల్లంపట్టు, కాటన్ పట్టు వంటి సంప్రదాయ చీరలను స్వచ్ఛమైన హ్యాండ్లూమ్ విధానంలో తయారు చేస్తూ, శిల్పకళకు జీవం పోస్తోంది. డిజైన్‌లో సంప్రదాయం, రంగుల్లో శోభ, నేయడంలో మన్నిక వలన చీరలు ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా మగ్గాల నుంచి వినియోగదారుని చేరే విధానం వల్ల న్యాయమైన ధరలకు నాణ్యమైన చీరలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇది కేవలం వ్యాపారం మాత్రమే కాదు స్థానిక మగ్గం కార్మికులకు ఉపాధి, హ్యాండ్లూమ్ రంగానికి భవిష్యత్ అనే సామాజిక బాధ్యతగా కూడా కనిపిస్తోంది. నిజమైన మగ్గాల చీరలే కావాలంటే ప్రజలు హ్యాండ్లూమ్ వైపు తిరిగి చూడాలి. వినియోగదారుల మద్దతుతోనే ఈ రంగానికి భవిష్యత్ ఉంటుందని చెప్పారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర - రేపల్లె : ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి తల్లిదండ్రులు తమ బిడ్డలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని డాక్టర్ పవన్ చైతన్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇసుకపల్లి అయోవ బాలికల పాఠశాల ఎదురు ఉన్న బస్సు షెల్టర్ లో చిన్నారులకు వైద్యుల పర్య వేక్షణలో పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ చైతన్య మాట్లాడుతూ పోలియో మహమ్మారి బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం వైద్య శాఖ ద్వారా పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాట్లు చేసి, చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే లక్ష్యంతో వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పనిచేస్తున్నారని డాక్టర్ పవన్ చైతన్య వివరించారు. సూపర్‌వైజర్ ఎం.ఎల్లయ్య, వైద్య సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.

చినగంజాంలో...

విశాలాంధ్ర - చినగంజాం : పల్స్ పోలియో ఆదివారం సందర్భంగా చిన్నగంజాంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో జనగాం తహసీల్దార్ ప్రభాకరరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శ్రీచరణ్, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బందితో పల్స్ పోలియో ఆదివారం కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు.

రేపల్లెలో....

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 161 మంది అంగన్వాడీ వర్కర్లు విధుల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించా రని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సుచిత్ర అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో సంబంధిత సూపర్‌వైజర్లు, సీడీపీఓలు హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నథిక్, సీడీపీఓ మారు పూడి సుచిత్ర, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, సూపర్వైజర్లు హిమబిందు, రాధిక, పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా చిన్నారులను పోలియో రహిత భవిష్యత్తు వైపు నడిపించడంలో అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో కృషి చేయడం ప్రశంసనీయమని తెలిపారు.

భీమవారిపాలెంలో..

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రతి బిడ్డకు రెండు చుక్కలు వేయడం వారి ఆరోగ్యానికి నూరేళ్ల రక్షణ అని జనసేన పార్టీ నాయకులు కారుమూరి ఆంజనేష్ అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యే యంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పోలియో చుక్కలు కార్యక్రమం పట్టణంలోని 16వ వార్డు భీమవారిపాలెంలో ఆయన పాల్గొని చిన్నారులకి పోలియో చుక్కలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ కమల్ కుమారి, అంగన్వాడీ టీచర్ పార్వతీ, ఆర్.పి శ్రీదేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కూచిపూడిలో....

విశాలాంధ్ర - నిజాంపట్నం : చిన్నారుల నిండు జీవితానికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము అన్నారు. మండలంలోని కూచినపూడిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని కొలసాని రాము ప్రారంభించి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు వైద్య సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్లలో....

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారుల ఆరోగ్యానికి రక్షణ మెట్లు అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన పల్స్ పోలియో మహోద్యమాన్ని నిర్వహిస్తుందని చిన్నపిల్లల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివారం బూత్‌లలో చుక్కలు వేయించుకోలేని వారి కోసం సోమ, మంగళవారాల్లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు నేరుగా ఇంటింటికీ వచ్చి సేవలందిస్తారని తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు ప్రయాణాల్లో ఉన్న వారి కోసం ప్రత్యేక ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.

ప్రజలకు నాణ్యమైన మాంస ఉత్పత్తులు

రాష్ట్ర మీట్ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలకు నాణ్యమైనటువంటి మాంస ఉత్పత్తులను అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర మీట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పశు సంవర్ధక శాఖ జెడి బి.వేణుగోపాల్‌తో కలిసి బాపట్ల పట్టణంలో మార్కెట్ రోడ్డు, బీచ్ రోడ్డు, పాత బస్టాండు రోడ్డు లో మాంస విక్రయ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. చికెన్, మటన్ విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గతంలో రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏర్పడినటువంటి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు అప్పట్లో ఇదే మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నన్ను నియమించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మాంస ఉత్పత్తులపై ఒక నాణ్యత ప్రమాణాలను ఏర్పాటు చేసి అలాగే సామాన్య ప్రజలకు ఆరోగ్య భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకుండా ప్రతి ఒక్క జిల్లాలో పర్యటించి మాంస ఉత్పత్తుల విక్రయశాలపై అలాగే మాంస ఉత్పత్తులను సరఫరా చేసేటటువంటి సంస్థలపై కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాపట్ల పట్టణంలో స్లాట్ హౌస్ లేనందున ఈ సమస్యలు ఉన్నాయని, రాష్ట్ర మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా పట్టణంలో స్లాట్ హౌస్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల పట్టణంలో పలు చికెను మటన్ దుకాణాలను పరిశీలించిన సందర్భంగా అపరిశుభ్రతరంలో ఫ్రిజ్లలో నిల్వ ఉన్న మాంసాన్ని స్వాధీన పరుచుకుని పలు షాపులకు జరిమానావిధించడం జరిగిందని తెలిపారు. ఏపీ మాంసం అభివృద్ధి కార్పొరేషన్ సిబ్బంది, పశు సంవర్ధక జేడీ బి.వేణుగోపాల్, మున్సిపల్ నుండి వెటర్నరీ డాక్టర్ శివారెడ్డి, శానిటరీ ఇనిస్పెక్టర్లు సయ్యద్, కరుణ, ఫుడ్ ఇనిస్పెక్టర్ ప్రణీత్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.

జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొల్లూరు : మాజీ సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కొల్లూరు మండల పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొల్లూరులోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండలంలోని నాయకులు జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజును పునస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు తొలుత మాజీ సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేచి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణకు వ్యతిరేఖంగా, గ్రామ సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేసి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సుగ్గున మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం, నాయకులు బిట్రగుంట సత్యనారాయణ, కూచిపూడి మోషే, చిలకా ప్రకాశం, ఆళ్లమూడి మధు, గరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : చీరాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్‌బాబు ఆదేశాలతో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా గడియార స్తంభం సెంటర్ లో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్‌లో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తదాన చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల పట్టణ పార్టీ అధ్యక్షులు యాతం మేరి బాబు, చీరాల మండల పార్టీ అధ్యక్షులు బక్క అద్దంకి రెడ్డి, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు సాదు రాఘవ, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు, వాసిమల్ల వాసు, మాజీ వైస్ చైర్మన్ జైసన్ బాబు, కౌన్సిలర్లు బత్తుల అనిల్, కంపా అరుణ్, చీమకుర్తి బాలకృష్ణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్, డి.బొడ్డు సుబ్బారావు, సీనియర్ నాయకులు బిట్రా శ్రీనివాసరావు, కోడూరి ప్రసాద్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు రాజు వెంకటేశ్వర్ రెడ్డి, పిట్టు నాగిరెడ్డి, కావూరి రమణారెడ్డి, బిక్కి వెంకటరాజు, తేళ్ల పెద్ద రాంబాబు, శీలం చంటి, ఖాదర్, అక్కల శ్రీనివాస్ రెడ్డి, మచ్చ సువార్త, హెచ్ రమేష్, ముచ్చు దేవేంద్ర, గోలి గిరి, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రేపల్లెలో....

విశాలాంధ్ర - రేపల్లె : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో రేపల్లె పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కరేటి శేషగిరిరావు, మండల పార్టీ కన్వీనర్ అనిల్ కుమార్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి చిమటా బాలాజీ, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు చిత్రాల ఓబేదు, సముద్రాల ప్రభు కిరణ్, పంతగాని రమేష్, గౌస్ భాష, షేక్ అబ్దుల్ ఖుద్దుస్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, కాటూరి శివ నాగబాబు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు నాగలక్ష్మి, మహిళా ప్రతినిధులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆ పార్టీ నాయకులు రక్తదాన శిబిరం నిర్వహించారు.

నిజాంపట్నంలో....

విశాలాంధ్ర - నిజాంపట్నం : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నిజాంపట్నంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేపల్లె నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఈవూరి గణేష్ హాజరయ్యారు. తొలత దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త చిమట బాలాజీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఓబేదు, వైఎస్ఆర్సిపి రేపల్లె టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరిరావు, నిజాంపట్నం మండల వైసీపీ ఉపాధ్యక్షుడు వి.పూర్ణచంద్రరావు, నిజాంపట్నం టౌన్ వైసీపీ కన్వీనర్ అజీమ్ బేగ్, కేసన శంకర్రావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన నిజాం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నిజాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులకు వైద్య సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో చుక్కలు చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని అన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా సహకరించాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి జూనెద్, టిడిపి నాయకులు సలీం, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పనిసరి

విశాలాంధ్ర - బాపట్ల : ఎలాంటి అపోహలు నమ్మకుండా, మీ పిల్లల భవిష్యత్తు కోసం తప్పకుండా పోలియో చుక్కలు వేయించండని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పట్టణంలోని 3వ వార్డు రెల్లికాలని ఎలిమెంటరీ స్కూల్లో, బాపట్ల పట్టణంలోని 7వ వార్డు శారదాపురి కాలనీలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమం అయిన పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పోలియో అనేది చిన్న పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి ఇది ఒకసారి వచ్చిందంటే జీవితాంతం వికలాంగత్వానికి దారి తీస్తుందన్నారు. దురదృష్టవశాత్తు, దీనికి పూర్తి చికిత్స లేదన్నారు. కానీ నివారణ మాత్రం కచ్చితంగా ఉంది, అదే పోలియో చుక్కలు అని అన్నారు. మన దేశ ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం వల్లనే భారత్ ఈ రోజు పోలియో - రహిత దేశంగా నిలిచిందన్నారు. ఇది ప్రభుత్వంతో పాటు ప్రజలందరి సహకారంతో సాధ్యమైందన్నారు. అయినప్పటికీ, మనం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఎందుకంటే పోలియో వైరస్ మళ్లీ ప్రవేశించే అవకాశం ఉందన్నారు. ఒక్క పిల్లవాడిని కూడా మిస్ కాకూడదు అనే నినాదంతో ముందుకు సాగుదాం అన్నారు. పోలియో రహిత భారతాన్ని కాపాడుదాం అని ఎమ్మెల్యే అన్నారు. బాపట్ల నియోజకవర్గ జనసేనా పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.